## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 9 మంగళవారం, ఏప్రిల్ 9, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2


# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు రహేల్‌కు రిమాండ్ విధింపు

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రహేల్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ప్రగతి భవన్ వద్ద కారు ప్రమాదం కేసులో రహేల్ నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. రహేల్ కోసం గత కొంత కాలంగా పోలీసులు గాలిస్తున్నారు. అరెస్ట్ అనంతరం రహేల్‌ను పోలీసులు.. జడ్జీ ఎదుట హాజరుపరిచారు. దీంతో, ఈనెల 22 వరకు రహేల్‌కు రిమాండ్ విధించారు. అనంతరం, రహేల్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ప్రగతి భవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తర్వాత రహేల్ దుబాయ్‌కు పారిపోయాడు. దీంతో, రహేల్‌కు ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు. ఈ క్రమంలో ఈరోజు రహేల్ దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా పంజాగుట్ట పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అయితే, ప్రగతి భవన్ వద్ద జరిగిన ప్రమాదంలో రహేల్‌ను తప్పించేందుకు తన బదులు ఇంట్లో పనిచేసే మరొకరు కారు నడిపినట్టు చూపించారు నిందితులు. కానీ, అసలు నిందితుడు రహేల్‌గానే పోలీసులు గుర్తించారు. డిసెంబర్ 23 2023వ తేదీన తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హైదరాబాద్‌లోని ప్రగతి భవన్(ప్రస్తుత ప్రజా భవన్) వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. ప్రగతి భవన్ వద్ద ఉన్న బారికేడ్లపైకి దూసుకెళ్లి వాటిని ధ్వంసం చేసింది. అప్రమత్తమైన పోలీసులు అక్కడికి చేరుకుని వాహనంలో ఉన్న వారిని అదుపులోకి తీసుకుని నిందితులను పంజాగుట్ట పోలీస్ స్టేషన్?కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే షకిల్ కుమారుడు రాహేల్ ఈ విధ్వంసం సృష్టించినట్లు తెలిసింది. అయితే పోలీస్ స్టేషన్ నుంచి అతడు తప్పించుకోవడంతో నిందితుడు కావాలనే తప్పిపోయాడా ఎవరైనా తప్పించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించి అసలు నిందితుడు రహేల్ అని తేల్చారు. జూబ్లీహిల్స్‌లో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదం కేసులో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ ప్రమాదం సమయంలో షకీల్ కొడుకే రహేల్ కారు నడిపినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో, ఈ కేసుపై మళ్లీ దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-45లో 2022న మార్చి 17న జరిగిన రోడ్డు ప్రమాదంలో 2 నెలల చిన్నారి మృతి చెందాడు. ఈ కేసులో దర్యాప్తును పోలీసులు తిరిగి ప్రారంభించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆ రోజు దుర్గం చెరువు నుంచి జూబ్లీహిల్స్ వైపు వచ్చిన మహీంద్రా థార్ వాహనం రాత్రి ఎనిమిది గంటలకు రోడ్డు దాటుతున్న యాచకులను ఢీకొట్టింది. ముగ్గురు మహిళలకు గాయాలు కాగా రెండు నెలల బాలుడు దుర్మరణం చెందాడు. కారులోని యువకులు పారిపోయినప్పటికీ వాహనంపై



ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటంతో షకీల్ వాహనంగా తేలింది. అయితే అందులో తన కుమారుడు లేడని షకీల్ ప్రకటన ఇచ్చారు. మరోవైపు అఫ్రాన్ అనే మరో యువకుడు తానే కారు నడిపినట్లు అంగీకరించి లొంగిపోయాడు. స్టీరింగ్‌పై వేలిముద్రలు అఫ్రాన్‌వేనని అప్పట్లో పోలీసులు ప్రకటించారు. బాధితుల వాంగ్మూలాల సేకరణ సహా, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా మాజ్ అనే మరో యువకుడితో పాటు కారులో రాహిల్ ఉన్నట్లు తేలడంతో దర్యాప్తు మలుపు తిరిగింది. తాజాగా దర్యాప్తులో ఆరోజు కారు నడిపింది రహేల్ అని పోలీసులు గుర్తించారు. మరోవైపు.. అప్పట్లో 304-%దీ% సెక్షన్ చేర్చకపోవడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ గురించి ఆరా తీయకపోవడం లాంటి కారణాలను విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రకు వెళ్లి బాధితులను నగరానికి తీసుకొచ్చి వారితోపాటు మరికొందరి వాంగ్మూలాలు సేకరించారు. ఘటన జరిగిన రోజు డ్రైవింగ్ సీట్ నుంచి లావుగా ఉన్న యువకుడు పారిపోయాడంటూ బాధితులు వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. దీన్నిబట్టి రాహేల్ డ్రైవింగ్ సీట్లో ఉన్నట్లు పోలీసులు నమ్ముతున్నారు.



## కల్వకుంట్ల కవితకు దక్కని ఊరట.. మధ్యంతర బెయిల్ నిరాకరణ

ఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యంతర బెయిల్ నిరాకరిస్తూ సోమవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు కాంప్లెక్స్‌లోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణ ఆలస్యం అవుతుండడంతో.. తన చిన్న కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలంటూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఇప్పటికే ఆమె కుమారుడికి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయని, ఇప్పుడు బెయిల్ అవసరం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. ఈ క్రమంలో 4వ తేదీన వాదనలు ముగియగా.. తీర్పు రిజర్వ్ చేసి తీర్పు నేటికి వాయిదా వేశారు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా. ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ ఇవాళ ఉదయం కోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇదిలా ఉండగా.. లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన కవిత మార్చి 26వ తేదీ నుంచి కవిత తీహార్ జైల్లో ఉన్నారు. కవితకు కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఇవాళ కవితకు మధ్యంతర బెయిల్ నిరాకరించడంతో.. రేపు(మంగళవారం) మళ్లీ కోర్టు ముందు హాజరుపరుస్తారు. మరోవైపు.. కవిత సాధారణ బెయిల్ పిటిషన్‌పై మాత్రం ఈ నెల 20న ఇరుపక్షాల వాదనలు వింటామని కోర్టు ఇదివరకే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఆ పిటిషన్‌ను త్వరగతిన విచారణ చేప్టాలంటూ ఆమె కోర్టును ఆశ్రయిస్తూ మరో పిటిషన్ వేయనున్నట్లు తెలుస్తోంది.

## ఎన్నికల ముందు ఎంత మందిని జైల్లో వేస్తారు? సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో వేస్తారని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. సోషల్ మీడియాలో ఆరోపణలు చేసిన అందరినీ జైల్లోకి నెట్టలేమని తెలిపింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ యూట్యూబర్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్ భూయన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పు వెల్లడించారు. సీఎం స్టాలిన్‌పై 2021లో యూట్యూబర్ దురైముగురుగన్ సత్తాయి అవమానకర వ్యాఖ్యలు చేశారు. ఆ కేసులో అతన్ని అప్పట్లో అరెస్టు చేశారు. 2021 నవంబర్‌లో మద్రాసు హైకోర్టు అతనికి బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత హైకోర్టులోని డివిజన్ బెంచ్ ఆ బెయిల్‌ను రద్దు చేసింది. తన బెయిల్‌ను రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు ఆదేశాలను మురుగన్ సుప్రీంలో సవాల్ చేశారు. 2022లో అత్యున్నత న్యాయస్థానం ఆ యూట్యూబర్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. అప్పటి నుంచి అతను ఆ బెయిల్‌పైనే ఉన్నాడు. గడిచిన 2.5 ఏళ్లుగా మురుగన్ బెయిల్‌పైనే ఉన్నారని, అతని బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తాము కొట్టిపారేస్తున్నామని నేడు సుప్రీం బెంచ్ తెలిపింది. కాగా మురుగన్ తనకు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడని నిరూపించడనికి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని పేర్కొంది. బెయిల్‌పై ఉన్న యూట్యూబర్ అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఆయనపై షరతు విధించాలన్న అభ్యర్థనను సైతం కోర్టు తోసిపుచ్చింది. 'ఎన్నికల ముందు యూట్యూబ్‌లో ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరినీ కటకటాల వెనక్కి నెట్టడం ప్రారంభిస్తే, ఎంతమందికి జైలు శిక్ష పడుతుందో ఆలోచించండి.. ఎంతమందికి జైలు శిక్ష పడుతుందో ఆలోచించండి' అంటూ జస్టిప్ ఓకా ప్రశ్నించారు.

## మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేస్తారు: కిషన్‌రెడ్డి

జూన్ 8న లేదా 9న నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. ప్రధాని మోదీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు లేవన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ దిగుమతి చేసుకునే వాళ్లమని, ప్రస్తుతం మనమే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాల్లో అవినీతి జరిగిందన్నారు.



## ప్రధాని మోదీపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్, పవన్ ఖేరా, గుర్దీప్ సప్పల్‌లతో కూడిన ప్రతినిధి బృందం సోమవారం మధ్యాహ్నం నిర్వాచన్ సదన్‌లో ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యారు. తమ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్‌తో పోల్చుతూ మోదీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధానిపై ఈసీకి ఫిర్యాదు చేశారు. అలాగే పార్టీ ఎన్నికల ప్రచారంలో సాయుధ బలగాలను కొనసాగించడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందంటూ బీజేపీపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది కాగా ఏప్రిల్ 6న రాజస్థాన్‌లో అజ్మీర్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోను అబద్ధాల మూటగా అభివర్ణించారు. మేనిఫెస్టోలోని ప్రతి పేజీ భారత్‌ను ముక్కలు చేసే ప్రయత్నంగా ఉందన్నారు. ముస్లిం లీగ్ ముద్ర ఉన్న కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నదంతా వామపక్షాలు స్వాధీనం చేసుకున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు సిద్ధాంతాలు, విధానాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ తమ మొత్తం పార్టీని కాంట్రాక్ట్‌పై అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించినట్లు కనిపిస్తోందన్నారు. అయితే మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 180 సీట్ల మార్కును దాటేందుకు బీజేపీ కష్టపడుతోందని విమర్శలు గుప్పించింది. ఆ భయంతోనే మళ్లీ హిందూ-ముస్లిం కథను ఉపయోగిస్తుందంటూ మండిపడింది.



## అవ్వాతాతలూ ఆలోచించండి: సీఎం వైఎస్ జగన్

ఒంగోలు: "పేదలకు గానీ, అవ్వాతాతలకు గానీ, పిల్లలకు గానీ, ఏ వర్గానికైనా సరే.. మంచి చేసే విషయంలో జగన్‌తో పోటీ పడే నాయకుడు ఈ దేశయిలోనే ఎక్కడా ఉండడు అని గర్వంగా చెబుతున్నా. వెసులుబాటును బట్టి అవకాశం ఉంటే ఎక్కడా మీ బిడ్డ తగ్గడు. మరీ ముఖ్యంగా అవ్వాతాతల విషయంలో అసులు తగ్గే అవకాశం, పరిస్థితి ఉండనే ఉండదు అని స్పష్టంగా చెబుతున్నా. మన ప్రమాణ స్వీకారం రోజు వలంటీర్ వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించే కార్యక్రమంపైనే మొట్ట మొదటి సంతకం చేస్తా" అని ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మీ బిడ్డకు అబద్ధాలు ఆడటం, మోసం చేయడం తెలియదు కాబట్టి బాబు, ఆయన కూటమితో ఈ రెండు విషయాల్లో మాత్రం పోటీ పడలేదని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రకాశం జిల్లా వెంకటాచలంపల్లి గ్రామంలో పెన్షనర్లతో సీఎం జగన్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మీ బిడ్డ ప్రభుత్వంలో 99 శాతం హామీలను అమలు చేశాం. రంగు రంగుల హామీలతో వస్తున్న చంద్రబాబును నమ్మెుదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను అసలు నమ్మకండి. చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే' అని అన్నారు.



# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 8ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థిగా బండి వెంకటేశ్వరరావు...ఏలూరు: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఇండియా కూటమి తరఫున సిపిఐ నుండి బండి వెంకటేశ్వరరావును ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా పరిచయం అనంతరం అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత విశ్వాసాల పట్ల విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పనిచేస్తుందని విమర్శించారు. పదేళ్ల బిజెపి పాలనలో ప్రతిపక్షాలు, మేధావులు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. బిజెపి మతతత్వ పాలనతో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం మోడీ తన పాలనలో దేశాభివృద్ధి సాధించానని గొప్పలు చెప్పుకుంటూ సంపద సృష్టించే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతున్నారని విమర్శించారు. మళ్లీ అధికారం కోసం బిజెపి కుట్రలు చేస్తున్నదని, తనకు అనుకూలంగా లేని పార్టీలపై ఈడితో దాడులు చేయించి అక్రమ అరెస్టులు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించకుండా మోడీ పాలనకు వంత పలుకుతున్నారని ధ్వజమెత్తారు. కేసుల నుంచి రక్షణ పొందేందుకు ఢిల్లీ నాయకుల వద్ద రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని మండిపడ్డారు. విభజన హామీలు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సాధనకు కేంద్రాన్ని నిలదీయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ గెలిచిన చరిత్ర ఉన్నదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి ఈ కిషోర్ మాట్లాడుతూ మోడీ తిరిగి అధికారం చేపడితే రాజ్యాంగాన్ని మార్చేసి ప్రతిపక్షాలు లేకుండా చేయడానికి కుత్రపన్నుతున్నారని విమర్శించారు. ఇండియా




కూటమి అభ్యర్థిగా సీపీఐ తరఫున బండి వెంకటేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ఎన్ డి ఎ పార్టీలను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బండి వెంకటేశ్వరరావు గెలుపుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థి సిపిఐ నుండి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా, ఏలూరు నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేసామన్నారు. కార్మికుల పక్షాన, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం చేశామన్నారు. తనను సిపిఐ రాష్ట్ర సమితి, ఏలూరు జిల్లా సమితి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కంకి కొడవలి గుర్తుకి ఓటు వేసి అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వాణి వినిపించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వరకశ్యామల, మన్నవ యామిని, కాంగ్రెస్ నాయకులు దండు బోయిన చంద్రశేఖర్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ను సత్కరించిన మాచర్ల బిజెపి కన్వీనర్ గుమ్మడి నాసరయ్య

### పాల్గొన్న పల్నాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, పల్నాడు జిల్లా , సత్తెనపల్లి , మాచర్ల . ఎన్నికల ప్రచారం లో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం సత్తెనపల్లి పట్టణం లో సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లాలోని టిడిపి అభ్యర్థులు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్లు మరియు జనసేన నియోజకవర్గ కన్వీనర్లు లతోపాటు మూడు పార్టీల జిల్లా నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన పలు అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించారు. మూడు పార్టీల శ్రేణుల నుండి వారి అభిప్రాయాలను తీసుకున్న చంద్రబాబు ఎన్డీయే కూటమి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని పేర్కొన్నారు. మూడు పార్టీలు కలిసి కట్టుగా ముందుకు పోవాలన్నారు. ఈ సందర్భంగా మాచర్ల బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి నరసయ్య యాదవ్ పలు అంశాలను వివరించిన అనంతరం అధినేత చంద్రబాబును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో లావు కృష్ణదేవరాయలు , జూలకంటి బ్రహ్మారెడ్డి , చిరుమామిళ్ళ మధుబాబు , గుమ్మడి నరసయ్య యాదవ్ పాల్గొన్నారు.

## వేసవి కాలంలో గర్భిణీ స్త్రీలు అప్రమత్తంగా ఉండాలి మలేరియా అధికారి గోవిందరావువెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 8వేసవికాలంలో గర్భిణీ స్త్రీలు అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ చేస్తే వడ దెబ్బ తదితర అనారోగ్య సమస్యలుకు గురి అయ్యే అవకాశం ఉందని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం %జీూ జూూాచీ% లో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమానికి( %ూమీహీూ% )వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చినం గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ వేసవికాలం వలన అధిక వేడి వలన గర్భిణీ స్త్రీలు శరీరంలో ఉన్న నీరు చెమట రూపంలో బయటకు పోవడం వల్ల వడదెబ్బ గురి అయ్యి తొందరగా నిరసించి పోయే అవకాశం ఉందని, శరీర ఉష్ణోగ్రత పెరిగి జ్వరాలు బారినపడే అవకాశం ఉందని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలో దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేయవద్దని, ఎండలో ఎక్కువ సమయం పని చేయరాదని కొబ్బరి బొండాలు నీరు, గ్లూకోజ్ వాటర్,మజ్జిగ, %ూ=ూ% ద్రావణాన్ని తరచుగా తీసుకోవాలని ఎక్కువగా వడదెబ్బ గురయ్యా జాబితాలో చిన్న పిల్లలు వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఉన్నారని, కాటన్ దుస్తులు తలపాగా టోపీ గొడుగు వాడాలని వడదెబ్బకు గురైతే వెంటనే వైద్య సదుపాయం పొందాలని సూచించారు, అనంతరం వైద్య సిబ్బందితో ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## అగ్రిగోల్డ్ బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, గుంటూరు . ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ద% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం నుండి మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు పువ్వుల్లో పెట్టీ 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి, మరలా ఎన్నికలు సమీపిస్తున్న ఇంత వరకు ఇవ్వనందున, పువ్వులు లేవేమోనని సి.యం జగన్ మోహన్ రెడ్డి కి సోమవారం కొరియర్ ద్వారా పువ్వులు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు , అగస్టీన్ మరియు సీపిఐ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ పాల్గొన్నారు .

## రైల్వే కోడూర్ నియోజకవర్గంలో.. "ఐకమత్యంగా" కొనసాగుతున్న ఉమ్మడి పార్టీలు" ఎన్ డి ఏ"

**జనసేన పార్టీ గెలుపు "తథ్యం" మని అంటున్న విశ్లేషకులు... అధికార పార్టీలోని "రెబల్స్ ను" బుజ్జగిస్తున్న పాలకపక్ష పెద్దలు**

**షాసే మేర అంటున్న వైఎస్ఆర్సిపి రెబల్స్**

**ఇతర పార్టీలోకి వెళ్లావు కానీ...! ఫోటోలులో, వీడియోలులో, పడువద్దని చేతులు గడ్డాలు పట్టుకుని ప్రాదెయపడుతున్న "అధికార పార్టీ నాయకులు"**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 8 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏ ఉమ్మడి కూటమి 7/4/2024 తేదీన చిట్వేల్ మండలం రాజుగుంట పంచాయతీ చింతల చిలుక గ్రామం నుండి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగినది.. ఈ ప్రచారానికి వచ్చిన నాయకులు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానందరెడ్డి, మరియు విశ్వనాథ నాయుడు, బిజెపి గడ్డం చెంగల్ రాజు జనసేన పార్టీ తాతంశెట్టి నాగేంద్ర, చెన్న రాజు పోడు మణి మరియు మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు , అశేష జనవాహినితో ఇసుకవేస్తే రాలనంత విధంగా 4500 పైచిలుకు అభిమానులు ఓటర్ల రావడం 400కు పైన వాహనాలు రావడం.... వచ్చినటువంటి విన్నటువంటి వ్యక్తులు ప్రజలు ఆశ్చర్యపోయేలా ప్రజలు రావడం విశేషం, వచ్చిన ప్రతి ఒక్కరిని పేరు పేరున పలకరిస్తూ ఆదరణ అభిమానులు చూపుతూ పలకరించినటువంటి తెలుగుదేశం యువ నాయకుడు "ముక్క సాయి వికాస్ రెడ్డి" రైల్వే కోడూరు నియోజకవర్గానికి మొదటిసారిగా వాస్తు ప్రకారంగా ఈశాన్య దిక్కు నుంచి ప్రచారాన్ని మొదలుపెట్టడం జరిగింది.. అంతేకాక రాజు గుంట సర్పంచ్ నరసింహులు రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ తెలుగుదేశం ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరగడం పెద్ద ఎత్తున జనాల రావడం అందరినీ ఆశ్చర్య ముక్తుల చేసింది. నిన్న వచ్చిన జనాలను చూసి రైల్వేకోడూరులో జనసేన జెండా ఎగరవేయడం పక్క అంటూ, రాజకీయ విశ్లేషకులు చెప్పుకొచ్చారు అదేవిధంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ త్రిబుల్ ఇంజన్ ఉమ్మడికోటమి విజయకే తనానికి నాంది.. మన ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జైలుకు పంపించడం..! నారా చంద్రబ ాబునాయుడు ప్రభుత్వాన్ని తెలుగుదేశం జెండాని రెపరెప లాడించడం జరుగుతుందని



ధీమా వ్యక్తం చేశారు, ఈ ప్రచారంలోకి వచ్చినటువంటి అనేకమంది నాయకులు విశ్లేషకులు మితిన్ రెడ్డి హఠావో రాజంపేట బచావో అంటూ జనసేన పార్టీ తాతం శెట్టి నాగేంద్ర మాట్లాడారు, అంతేకాక అక్కడికి వచ్చిన ప్రతి నాయకుడు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి గురించి చెబుతూ ప్రజల్లో ఆనందాన్ని వ్యక్తం చేశారు, "రాక్షస పాలన మనకు వద్దు రామ రాజ్యమే ముద్దు" అంటూ నినాదాలతో ఆ కొండలులో పల్లెల్లో శబ్ద ధోని లతో హోరెత్తిపోయేలాగా జేజేలు పలికారు.



## అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్,08 ఏప్రిల్, అనంతపురం.ఫ్రెండ్స్ సొసైటీ, సహృదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారి పుట్టినరోజు వేడుకలు తన అభిమానులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అల్లు అర్జున్ గారి అభిమానులు ప్రతి సంవత్సరం అల్లు అర్జున్ గారి పుట్టినరోజు వేడుకలు చేస్తూ ఉంటారు.అందులో భాగంగా ఈరోజు ఒక మంచి ఆలోచనతో ఒక స్లమ్ ఏరియా ని ఎంచుకొని అక్కడ ఉన్న పేద ప్రజలకు అన్నం సమర్పణం కార్యక్రమం చేయడం జరిగింది. మరియు అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఒక మంచి ఆలోచనతో పది మందికి ఉపయోగపడేలా అల్లు అర్జున్ గారి అభిమానులు ప్రతి సంవత్సరం ఇలా చేయడం చాలా సంతోషకరమైనది అన్నారు. .పాల్గొన్న సభ్యులు అల్లు స్నేహాంశ,అల్లు సాయి,అల్లు అల్తాఫ్, అల్లు వినయ్, యుగంధర్, మహేష్ మరియు బన్నీ యువరాజ్, పిల్లలు పాల్గొన్నారు.



## 30,31వ వార్డులలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 30 , 31వ వార్డు లలో "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" ప్రోగ్రాం ఆదివారం జరిగినది . ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,యెనుముల కేశవరెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, విద్యాధరణి మురళి , యూనిట్ ఇంచార్జి బుల్లెద్దుల బాబు,67వ బూత్ ఇంచార్జి మాచర్ల బాబు, 68వ బూత్ ఇంచార్జి కంభంపాటి బాబు,కంబంపాటి ఆశీర్వాదం,చెరుకుపల్లి భూశనకుమారి,బిజెపి పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ ,జనసేన పార్టీ నాయకులు కొమర లాల్ కృష్ణ, షేక్ మాదిన్, %+%. లక్ష్మన్, మాడిపోయిన శ్రీహరి, చందు,తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు మరియు తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు 30,31వ వార్డు ప్రజలను కలిసి తెలుగుదేశం, జనసేన,బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరవాత అమలయ్యే సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించి చెప్పి జూలకంటి బ్రహ్మారెడ్డి కి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను నాయకులు, కార్యకర్తలు కోరారు.





## పురపాలక సంఘ పరిధిలో ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేస్తాం..... జూలకంటి బ్రహ్మారెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు పన్నుల రూపంలో పెద్ద ఎత్తున చెల్లిస్తున్నప్పటికీ పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు సరైన పార్కు లేకపోవడం శోచనీయమని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ తో కలిసి చిట్ చాట్ నిర్వహించారు. కళాశాలకు చెందిన క్రీడామైదానాన్ని విద్యార్థులు, ఎన్ సీ సి అవసరాలకు వినియోగిస్తూ ఉంటే బాగుండేదని పట్టణ ప్రజల కొరకు నూతన సౌకర్యాలతో పార్కు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన పార్కు పై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా వాకర్స్ తోటి ముచ్చటించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి సీనియర్ సిటిజన్స్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాల్లోని టీ స్టాళ్ల వద్ద ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, కేశవరెడ్డి ,మురళి, గురువారెడ్డి ,శివారెడ్డి, వజ్రం నాయక్ , లెనిన్ బాబు, అనిల్ కుమార్, బాబు ఖాన్ , సాంబిరెడ్డి పాల్గొన్నారు.



## ఏజెన్సీ టైగర్ కరటం రాంబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

జనసంద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి8-4-2024జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి చిర్రి బాలరాజు జీలుగుమిల్లి కొయ్యలగూడెం బుట్టాయిగూడెం మండలాల వారీగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జిలుగుమల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈ రోజు ఉదయం 9.00 గంటల నుండి జీలుగుమిల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామం ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర నుంచి దర్భగూడెం మీదుగా జీలుగుమిల్లి నుండి బుట్టాయిగూడెం మీదుగా భారీ ర్యాలీని ,ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు ఈ ర్యాలీ ని ప్రారంభించారు..ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీ చిర్రి బాలరాజు , జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ టీడీపీ సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘలాదేవి ర్యాలీలో పాల్గొన్నారు... ఈ ర్యాలీ ప్రచారంలో భాగంగా ర్యాలీలో బుట్టాయిగూడెం చేరుకున్నారు ఐఈ కార్యక్రమంలో పోలవరం నియోజవర్గం ఏడు మండల అధ్యక్షులు, ఏడు మండల తెలుగుదేశం జనసేన బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు ప్రజలు పాల్గొన్నారు..



## కొత్తూరు జూట్ మిల్ మూయటం వలన వేలాది ప్రజలు జీనోపాధి కోల్పోతారు బడేటి చంటి వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 8యాజమాన్యం తన ఒంటెద్దు పోకడలకు స్వస్థిచెప్పి కొత్తూరు జ్యూట్‌మిల్లును కొనసాగిస్తూ వేలాది మంది కార్మికులకు ఆసరాగా నిలవాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి డిమాండ్ చేశారు. మూసివేసిన పెదపాడు మండలం కొత్తూరు జ్యూట్‌మిల్లును తెరిపించాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మిల్లువద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలుపుతూ బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు జ్యూట్‌మిల్లు కార్మికుల చేసే న్యాయ పోరాటానికి తమ పూర్తిమద్దతుంటుందన్నారు. జ్యూట్‌మిల్లు మూసివేత విషయంలో ఎమ్మెల్యే ఆళ్ళ నాని జోక్యం చేసుకొని, ప్రభుత్వపరంగా చేయూతనందిస్తామని హామీ ఇవ్వాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. పన్నులు, కరెంట్ బకాయిల అంశం ప్రభుత్వపరిధిలో ఉంటుంది కాబట్టీ ఈ విషయాలపై ప్రభుత్వం రాతపూర్వక హామీ ఇస్తే మిల్లును నడిపేందుకు యాజమాన్యం ముందుకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఆ దిశగా కృషిచేయాలన్నారు. ఏలూరు జ్యూట్‌మిల్లు మూసివేత వలన వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇప్పుడు కొత్తూరు జ్యూట్‌మిల్లును కూడా మూసివేస్తే ఎంతోమంది ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. టిఎన్‌టియూసి అధ్యక్షులు కోలపల్లి ఉమాశంఖర్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సీఐటీయూ ఏలూరు నగర కార్యదర్శి వీరంకి సాయిలు మాట్లాడుతూ కొత్తూరు జ్యూట్‌మిల్లును చట్ట విరుద్ధంగా మూసివేయడాన్ని ఖండించారు. అప్రజాస్వామిక పద్ధతిలో మిల్లును మూసివేసిన యాజమాన్యంపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘాల నేతలు జగన్నాధం, కాకర్ల అప్పారావు, నాగేశ్వరరావు, సూరిబాబు, శ్రీనివాస్, నాని, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## వై. రామవరం మండలంలో ప్రాచీన శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఎప్రిల్:08అల్లూరి సీతారామరాజు జిల్లా వై. రామవరం మండలంలోని ప్రాచీన శైవ క్షేత్రాలైనా గుర్రమంద గ్రామంలో కాశీ విశ్వనాథ స్వామి ని, పూతిగుంట గ్రామంలోని ఊబలింగేశ్వర స్వామిని అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకుని బలభద్రపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ మేడపాటి ఆనంద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఆనంద్ రెడ్డి కోరిక మేరకు ఇక్కడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అప్పుడు తనకంత మంచి జరిగిందని ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం జరిగిందని రానున్న ఎన్నికలలో అనపర్తి నియోజకవర్గం మరలా ఎమ్మెల్యేగా గెలవాలని తన మిత్రుడు ఆనంద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు మొక్కుకున్న ముక్కును చెల్లించడం జరిగిందని తెలియజేశారు ఇప్పుడు జరిగే సార్వత్రా ఎన్నికల్లో కూడా గెలిచిన తర్వాత మరల ఇక్కడకు వచ్చి స్వామివారి దర్శించుకుంటామని ఇంత మారుమూల వెనకబడిన ప్రాంతంలో కూడా ప్రాచీన శైవ క్షేత్రాలను ఇంత పరిశుభ్రంగా ఉంచి హిందూ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆలయ కమిటీ వారికి మరియు ఆనంద రెడ్డిని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేడపాటి ఆనంద్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంతాల గ్రామ సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## అనంత లో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్,08 ఏప్రిల్, అనంతపురం.ఫ్రెండ్స్ సొసైటీ, సహృదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారి పుట్టినరోజు వేడుకలు తన అభిమానులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అల్లు అర్జున్ గారి అభిమానులు ప్రతి సంవత్సరం అల్లు అర్జున్ గారి పుట్టినరోజు వేడుకలు చేస్తూ ఉంటారు.అందులో భాగంగా ఈరోజు ఒక మంచి ఆలోచనతో ఒక స్లమ్ ఏరియా ని ఎంచుకొని అక్కడ ఉన్న పేద ప్రజలకు అన్నం సమర్పణం కార్యక్రమం చేయడం జరిగింది. మరియు అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఒక మంచి ఆలోచనతో పది మందికి ఉపయోగపడేలా అల్లు అర్జున్ గారి అభిమానులు ప్రతి సంవత్సరం ఇలా చేయడం చాలా సంతోషకరమైనది అన్నారు.. పాల్గొన్న సభ్యులు అల్లు స్నేహాంశ,అల్లు సాయి,అల్లు అల్తాఫ్, అల్లు వినయ్, యుగంధర్, మహేష్ మరియు బన్నీ యువరాజ్, పిల్లలు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణముగా పరిశీలించాలి జిల్లా ఐజి వెల్లడి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 8రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏలూరు రేంజ్ ఐజి గౌరవ శ్రీ జి వి జి అశోక్ కుమార్ ఐపీఎస్ వారు ఈ రోజు అనగా 08.04.2024 వ తేది నాడు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా పోలీస్ అధికారులు మరియు సాయుధ దళాల అధికారులతో ఇప్పటి వరకు ఏలూరు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించిన ఏలూరు రేంజ్ గౌరవ ఐజి ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారుఏలూరు రేంజ్ గౌరవ ఐజి గ ఏలూరు జిల్లా లో ఇప్పటి వరకు జిల్లాలో తీసుకున్న చర్యల గురించి వివరించిన జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా ఎలక్షన్ కమిషన్ వారి యొక్క నియమ నిబంధనలు అనిసరించి విధులు నిర్వహించాలి అని గౌరవ ఐజి గారు వెల్లడసమస్యాత్మక,అతి సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచి, చెడు నడత కలిగిన వ్యక్తులను బైండోవర్ చెయ్యాలి అని, పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి తగిన సూచనలు, సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చెయ్యబడిన కేసుల గురించి, సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమ మద్యం గురించి, చెక్ పోస్ట్ ల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి, బైండోవర్ చెయ్యబడిన వారి గురించి, ఎన్నికలకు సంబందించిన ఇతర వివరాలను గురించి క్లుప్తంగా గౌరవ ఐజి కి వివరించారు. అనంతరం గౌరవ ఐజి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరంలో ఎన్నికలు నిర్వహిస్తూ, ప్రజలు వారి యొక్క ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా వారికి భరోసా కల్పించాలన్నారు. జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు తరచు సందర్శిస్తూ అక్కడ ఉన్న సమస్యలు, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలోని చెడునడత కలిగిన వ్యక్తులు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే బైండోవర్ చేయాలన్నారు. పెండింగ్ లో వున్నా అరెస్ట్ వారెంట్ లను వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, అరెస్ట్ పెండింగ్ వున్న కేసులలో ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చెయ్యాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను కట్టడి చెయ్యాలన్నారు. ప్రతిరోజు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు, ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే వెంటనే ఆ ప్రదేశానికి చేరుకునే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి స్వరూపా రాణి ఏ.అర్ అదనపు ఎస్పీ శ్రీ ఎన్ ఎస్.ఎస్ శేఖర్ ఏలూరు, జంగారెడ్డి గూడెం పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఏ .అర్ అర్. ఐ, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## :కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన నందివాడ మండల వైసిపి కీలక నేతలు

**అనమనపూడి ఎంపీటీసీ ఉషారాణి, పలువురు కీలక నేతలు టిడిపిలో చేరిక**

**నందివాడ మండలంలో అధికార పార్టీ కంచుకోటలు బీటలు వారాయి, ఎమ్మెల్యే నిరంకుశత్వంతో విరక్తి చెందిన ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి జై కొడుతున్నారు - వెనిగండ్ల రాము**

**నందివాడ మండలం జనార్ధనపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అనమనపూడి వైసీపీ ఎంపీటీసీ తిరుమలశెట్టి ఉషారాణితో పాటు ఆ పార్టీ నేతలు తిరుమలశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లారెడ్డి అంజిరెడ్డి, కొల్లారెడ్డి శివనారాయణస్వామి, కొల్లారెడ్డి తులసిరెడ్డిలు వెనిగండ్ల సమక్షంలో టీడీపీలో చేరిక**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.08. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ముఖ్యనేతలు అరెకపూడి రామశాస్త్రి, మలిరెడ్డి ప్రభాకరరెడ్డిలతో కలిసి, వైసీపీ నేతలకు,పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము.కీలక నేతలు టిడిపిలో చేరడంతో ఆందోళనలో అధికార పార్టీజనార్ధనపుర గ్రామ సెంటర్లో జరిగిన సభలో ప్రసంగించిన వెనిగండ్ల రాము.వెనిగండ్ల రాము పాయింట్స్గుడివాడలో గత 20ఏళ్ళుగా అభివృద్ధి కుంటుపడింది. జనార్ధనపురంలో వైసీపీని గెల్పిస్తే గ్రామమంతా నాశనమైపోయింది.,గ్రామస్థులకు తాగునీరు, రోడ్లు లేవు,ఇక్కడ దారుణమైన పరిస్థితులే ఉన్నాయి.ఉద్యోగాల సంగతైతే చెప్పాల్సిన అవసరం లేదు.ఇంత దుర్మార్గమైన పాలన ఒకే ఒక్కడు చేయగలడు, ఆ ఒకే ఒక్కడు 20ఏళ్ళుగా నియోజకవర్గాన్ని నాశనం చేస్తూ వస్తున్నాడు. అలాంటి వ్యక్తి గురించి ప్రజలు తెలుసుకుంటున్నారు. గత ఐదేళ్ళలో ఎంత దుర్మార్గమైన పాలన జరిగిందో మొదటి నుండి చెబుతూనే ఉన్నాను. వైసీపీ ప్రభుత్వంలో, ఎమ్మెల్యే కొడాలి నాని చేతుల్లో ప్రతిఒక్కరూ బాధితులే. ఈ గ్రామంలో వైసీపీలో ఉన్నవాళ్ళంతా మనలాంటి బాధితులే. టీడీపీలో చేరి గ్రామంలో అభివృద్ధికి ముందడుగు వేశారు. జనార్ధనపురాన్ని మళ్ళీ గొప్పగా చూపిద్దాం. ఈ గ్రామం హేమాహేమీలను అందించింది. అభివృద్ధిలో ముందుంచుదామని, మీకు తోడుగా నేనుంటానని వెనిగండ్ల హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పాయింట్స్ మార్పు మొదలైంది. కొడాలి నాని ఓడిపోతున్నాడు.అతని పనై పోయింది. గత ఐదేళ్ళుగా ప్రజలకు అరచేతిలో కొడాలి నాని వైకుంఠం చూపించాడు.పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడు.గుడివాడ నియోజకవర్గంలో సంపదను, పంచాయతీల నిధులను కూడా దోచుకున్నాడు. ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా సొల్లు కబుర్లు చెబుతున్నాడు.ఇవే నా చివరి ఎన్నికలు అని కొత్త డ్రామా మొదలుపెట్టాడు. ఇంకో 5సంవత్సరాలు దోచుకోవడానికి సిద్ధమయ్యాడు. ఐదేళ్ళలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది.దోచుకోవడానికే ఈ సమయమంతా సరిపోయింది.అందరూ కలిసిరండి. మీ పిల్లల, రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. సరైన నిర్ణయం తీసుకోండి. అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మన బతుకులు బాగుపడతాయి. మీ కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు మేమంతా పనిచేస్తాం. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బాలశౌరికి గ్లాసు గుర్తుపై, వెనిగండ్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెల్పించాలిటీడీపీలో చేరిన కొల్లారెడ్డి అంజిరెడ్డి పాయింట్స్ వైసీపీకి ఓటు ఎందుకు వేయాలి. జనార్ధనపురంలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు పదవులన్నీ గెల్పించి వైసీపీకి ఇచ్చాం. ఐదేళ్ళలో గ్రామానికి కొడాలి నాని ఏం చేశాడో చెప్పాలి. ఇదే జొన్నపాడులో మా వెనక వందల మంది వస్తారు. వెనిగండ్లకు భారీ మెజార్టీ తీసుకువస్తాం. మీరెవరికీ భయపడాల్సిన పనిలేదు. మనందరికీ తోడుగా వెనిగండ్ల రామన్న ఉన్నారు. రామన్నను బలపర్చి గెల్పిద్దాం. వెనిగండ్లను ఆశీర్వదించాలని కొల్లారెడ్డి అంజిరెడ్డి కోరారు.

## గుడ్లవల్లేరు మండలంలో కొనసాగుతున్న కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన

**మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరిలతో కలిసి గుడ్లవల్లేరు గ్రామంలో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాము**





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.08. అంబేద్కర్ నగర్ కాలనీ, మంచినీటి చెరువు ఏరియా, జగనన్న కాలనీ, చంద్రన్న కాలనీలలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేపట్టిన రాము.ఎన్టీఆర్ విగ్రహం వద్ద గజ మాలలతో రాముకు గజమాలతో ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు.ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు.దేవాలయాల్లో పూజలు,చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించిన రాము.చిన్న పెద్ద అనే తేడా లేకుండా – బాలుడు నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతున్న రామువివిధ వర్గాల ప్రజానీకాన్ని ఆత్మీయంగా పలకరిస్తూ, సాగుతున్న రాము పర్యటనలో, ఉత్సాహంగా పాల్గొంటున్న పార్టీ శ్రేణులు.పలుచోట్ల టపాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై జై రాము అంటూ నినాదాలు చేస్తూ సందడి చేస్తున్న యువత.వెనిగండ్ల రాము పాయింట్స్కూటమి ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాను. విద్యావంతులు, కష్టపడే యువతకు 20 వేల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాం. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో , కేంద్ర ప్రభుత్వ నిధులతో మందకోడిగా జరుగుతున్న త్రాగునీటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తాం.గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మిస్తాం. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిస్తే చంద్రబాబు, ఎంపీ వల్లభనేని బాలసౌరి సహకారంతో అభివృద్ధిలో గుడివాడ నియోజకవర్గం ముందు ఉండే విధంగా అభివృద్ధి చేస్తా.సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నాను.రాము పర్యటనలో బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి , టీడీపీ నాయకులు కొడాలి రామరాజు,అడుసుమిల్లి చిట్టిబాబు,%ఎ%. శివప్రసాద్ ,బొప్పన్న శివప్రసాద్ , జంగం మోహన్ రావు,చాపరాళ్ల బాలాజీ,చాపరాల రాజా,మల్లీబోయిన సుబ్రమణ్యం ,సురగాని ప్రసాద్,కాగిత నరేంద్ర ,వీరమాచినేని రత్నాకర్ ,ఈడే మోహన్ ,పామర్తి కన్య భాస్కరరావు, గోవాడ శివ, అట్లూరి స్వరూప్, కాటూరి కిషోర్, మేక అనిల్,మేక శ్రీనివాసరావు,అడుసుమిల్లి రాము ,బర్రా మధుసూదన్ రావు ,బుర్ర ప్రసాద్ ,ఆకుల శివయ్య,దేవిశెట్టి రామకృష్ణ,%వా% ప్రసాద్, సమ్మెట సాంబయ్య, నిమ్మగడ్డ సత్యసాయి,తూము పద్మజ,తెల్లాకుల నాగలక్ష్మి,దివ్య చౌదరి,మన్యం పద్మావతి,ఈడే కృష్ణ ,గుత్తికొండ బోస్ ,దారా సత్యనారాయణ,అందువల్ల ఏసుపాదం,సొంటి కోటయ్య,అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),గుడివాడ జోన్స్ ,మన్యం నరసింహారావు, పాలేటి ఆంజనేయులు ,మద్దికూరి ప్రభాకర్,మన్యం నరసింహారావు,కొసరాజు ఉపేంద్ర,కాగిత హరికృష్ణబెజవాడ రాంబాబు ,చెరుకు మహేష్,మాదాసు ప్రసాద్, పొట్లూరి స్వరూప్ ,బుర్ర నాగేశ్వరరావు ,వాసే విజయ్ కుమార్ ,బుర్ర ధనుకోటి ,నందమూరి రాజశేఖర్ రావు,బెజవాడ వెంకయ్య,అబ్దుల్ కరీం ,కంచర్ల ప్రకాష్ (పాము).జనసేన పార్టీ నాయకులు పేర్ని జగన్ ,మజ్జి శ్రీనివాసరావు ,కుప్పినేని శేషవేణి ,తోట చిన్నారి ,అడపా బాబి,%ూా%. శ్రీనివాసరావు ,సూరిశెట్టి రాజబాబు ,కొదమల గంగాధర్ ,ఇమ్మిడిశెట్టి భాను ,బుల్ల కింగ్,సాయన శ్రీనివాసరావు, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో రోజున “సూపర్ సిక్స్ ,,డోర్ టు డోర్ “..భాగంగా

## ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి వివరించిన “ముక్క వరలక్ష్మి వారు... శిరీష వారు”

### పల్లె పల్లెల్లో ప్రజా ఆదరణతో దూసుకుపోతున్న ఎన్డీఏ కూటమి







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 8 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో చిట్వేల్ మండలం 8/4/2024తేది,,న రాజు కుంట పంచాయతీ , అనుంపల్లి గ్రామం,అశోక్ నగర్ ,ఎస్ టీ కాలనీ మరియు చేర్లోపల్లి పంచాయతీ, తిమ్మయ్యపాలెం ఎస్టీ కాలనీ నందు “సూపర్ సిక్స్ డోర్ టు డోర్” కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి.. మీ అమూల్యమైన ఓటు గాజు గ్లాసు మరియు కమలం పువ్వు కు వేయమని కోరిన రైల్వే కోడూరు కూటమి అభ్యర్థి “అరవ శ్రీధర్ “ మరియు “అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు” మరియు తెలుగుదేశం యువజన నాయకుడు “ముక్క సాయి వికాస్ రెడ్డి సతీమణి ముక్కా శిరీష వారు”... ఈ కార్యక్రమానికి ఎన్ డి ఏ ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది, ఈ సంకల్పానికి విపరీతమైన ప్రజాధరణ లభించింది. అని త్రిబుల్ ఇంజన్ ఎన్ డి ఏ త్రీ ముఖ పార్టీలు కార్యకర్తలు చెప్పడం జరిగినది.

# గోకవరం మండలం టిడిపి జనసేన బిజెపి విస్తృత సమావేశం

### ఈనెల 15 నుండి జ్యోతుల నెహ్రూ చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం ప్రారంభం

### మూడు పార్టీలు సమన్వయంతో గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించాలి

### జ్యోతుల నెహ్రూ



గోకవరం. జన సముద్రం న్యూస్ ఏప్రిల్.8 తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం ఏప్రిల్ 8 గోకవరం మండలం కృష్ణుని పాలెంలో గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నాడు టిడిపి జనసేన బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి కూటమి అభ్యర్థి అయిన జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుండి గోకవరం మండలంలో చైతన్య రథంపై గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని 11 రోజులపాటు జరిగే ఈ ప్రచారంలో టీడీపీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని నెహ్రూ పిలుపునిచ్చారు. రానున్న 30 రోజులు ఎంతో కీలకమని మూడు పార్టీల సమన్వయంతో సమిష్టిగా పనిచేసి తనను గెలిపించాలని నెహ్రూ కోరారు. ఈనెల పదో తారీఖున మండలంలో బీసీ సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. తను ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రధాన కారణం ఈ నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు,విద్య, వైద్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి చరిత్రలో నిలిచిపోయే పనులు చేపడతానని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదే సభా ప్రాంగణంలో అధికార వైసిపి ని వీడి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గోకవరం గ్రామం నుండి పసుమర్తి రామకృష్ణ (బుజ్జి), బత్తుల సూరజ్, బత్తుల రాయుడు కృష్ణుని పాలెం లోని 18 దళిత కుటుంబాలువైసీపీని వీడి టిడిపిలో జాయిన్ కావడం జరిగింది.మిరప రాజు,రాపాక సత్యం,రాపాక వెంకటరెడ్డి,మిరప చిన్ని,ఎద్దు ఎర్రయ్య,మిరప లక్ష్మణ్,ఎద్దు రాజు, మిరప చినరాజు అచ్చుతాపురం గ్రామనుండి గ్రామం నుంచి నల్లల శ్రీను,బొత్స సత్యనారాయణ తదితరులు వైసీపీని వీడి టిడిపిలో జాయిన్ కావడం జరిగింది.

## శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లొ నూతన రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు

### కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి కొండాపూర్ ఏప్రిల్ 08 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాననినూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శ్రీ రామ్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్ , ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నారాయణమ్మ, వసంత, మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి, పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్ని పేర, , సాంబ శివరావు, బంగారెడ్డి , జాయింట్ సెక్రటరీ: నర్సింహారెడ్డి, కె. శ్రీనివాస్, వాణి , డా. మల్లేష్, ప్రసాద్ రావు, రఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ:,వరాలు, సుధ , తిరుపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు: వసంతరావు, నారాయణమ్మ, లక్ష్మి, మహేందర్ సింగ్, రెహమాన్, టీవీ నారాయణ, ధనుజే, బి. పుల్లయ్య, ఈశ్వరయ్య, గురుమూర్తి బాస్కర్ రావు సోమయ్య, పత్రుడు, పగిడి వేంకటేశ్వరులు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన నాంపల్లి కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 8నాంపల్లి మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాశిక శ్రీరాములు తండ్రి రాశిక చిన్న మల్లయ్య గారు కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి 10రూ.ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి. జిల్లా. కాంగ్రెస్ నాయకులు ఎర్రెడ్ల రఘుపతి రెడ్డి.పూల వెంకటయ్య. సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి .గజ్జల శివారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఏరెడ్ల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, వల్లపు శివ యాదవ్, వార్డ్ మెంబర్స్ మరేపాకుల ఆంజనేయులు, పెండోట రాజు గ్రామ నాయకులు తదితరులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## ప్రాణాంతక విషా వాయువులను విడుదల చేసే మైనింగ్ ను ఆపాలి

జన సముద్రం న్యూస్ గాంధారికామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్ మైనింగ్ వెంటనే ఆపాలి గత పది సంవత్సరాల కన్నా ముందు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మైనింగ్ అడ్డుకోవడం కోసం అనేక పోరాటం జరిగినాయి దానివల్ల పర్యావరణాలు దెబ్బతింటాయని ప్రజలకు రోగాలు వస్తాయని పశువులకు అనేక సమస్యలు వస్తాయని ఎర్ర జెండా పార్టీ లు ఆరోజు చెప్పిన ఆరోజు ఎవరు పట్టించుకోలేదు ఈరోజు విషవాయువుల ప్రారంభమై అన్ని గ్రామాలలో విషాద జ్వరాలు కాళ్లు గుంజడం మనిషి లేవకుండా కీళ్ల నొప్పులు రావడం రెండు నెలల నుంచి ప్రారంభమై కుటుంబంలో ప్రతి మనిషికి విషవాయువుల ప్రారంభమై ఆస్పత్రులు పాలవుతున్న లక్షల రూపాయలు ఖర్చవుతున్న పాలకులకు మాత్రం ఏమీ పట్టనట్టు కనబడుతోంది స్థానిక ఎమ్మెల్యే మైనింగ్ ను బందు చేయించి నారు మళ్లీ ఎందుకు ప్రారంభించారో తెలియడం లేదు అని అధికారులు సమాధానం ప్రజలకు చెప్పాలని అన్నారు పాలకుల లాభాల కోసం ప్రజలకు ఏమైనా ఏది ఏమైనా పట్టవని అన్నారు ఎమ్మెల్యే స్పందించి మైనింగ్ ను ఆపాలని డిమాండ్ చేశారు ఇప్పటికే చర్మల్ బీర్మల్ సోమారం దుర్గం గుజ్జుల్ నేరల్ నాగులూర్ గ్రామాలలో అందరూ మంచాన పడ్డారని వీరికి విలువైన వైద్యం అందించాలని అన్నారు లేనిపక్షంలో ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ ప్రజా పంట జిల్లా నాయకులు దేవ్ సింగ్ నాయక్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ బంజారా సేవా సంఘం జిల్లా నాయకులు పోమా నాయక్ తదితరులు పాల్గొన్నారు





## చెరువులను నింపేందుకు మండల స్థాయి సమావేశం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.08.కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు గుడివాడ ఎంపీడీవో కే.జ్యోతి అధ్యక్షతన వేసవికాలం దృష్ట్యా మంచినీటి కాలువల ద్వారా త్రాగునీటి చెరువులను నింపేందుకై తీసుకోవలసిన చర్యలపై మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎఫ్. ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు ఇఓ పి ఆర్ డి డి.వెంకటేశ్వరరావు మరియు ఇరిగేషన్ ఏఈ అబ్దుల్ బెగ్ మాట్లాడుతూ ఈనెల 10వ తారీఖున త్రాగునీటి చెరువులను నింపేందుకు పైనుండి గుడివాడ ఛానల్ కు నీరు రావడం జరుగుతుందని ఈ సందర్భంగా కాలువ వెంబడి అనాథరైజ్డ్ మోటార్లు ఏమైనా ఉన్నచో వాటిని తొలగించి సక్రమంగా త్రాగునీటి చెరువులను నింపేందుకై ప్రతి చెరువుకి ఒక పర్యవేక్షణ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మండు వేసవిలో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రతి ఒక్క అధికారి కృషిచేసి త్రాగు నీటి చెరువులను 100% నింపేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిక్కవోలు మండలం లో వైస్సార్సీపీ బైక్ ర్యాలీ విజయవంతం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఏప్రిల్:08తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం వైయస్సార్ సిపి ఎమ్మెల్యే డాక్టర్ సత్య సూర్యనారాయణ రెడ్డి రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గూడూరు శ్రీనివాస్ ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది కొంకుదురు గ్రామంలో మొదలైన ఈ ర్యాలీ కి మండుటెండను కూడా లెక్కచేయకుండా అభిమానులు కార్యకర్తలు నాయకులు వేల సంఖ్యలో బైకుల మీద వచ్చారు దారి పొడవునా ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం లభించింది కుంకుదురు గ్రామానికి చెందిన నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నేకూరి రాజు ఆధ్వర్యంలో ఇందిరానగర్ వైఎస్ఆర్సిపి యూత్ “అనపర్తి గడ్డ డాక్టరన్న అడ్డా” అనే బ్యానర్లతో బైక్ ల మీద రావడం ఈ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ గుమ్మడికాయలతో దిష్టి తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పందలపాక మీద నుండి సాగిన ఈ ర్యాలీ బిక్కవోలు ఆర్ఎస్ పేట చేరుకుని అక్కడ వై డి ఆర్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు క్రేనులతో భారీ పుష్పగుచ్చం ,గజమాల వేశారు అనంతరం బలబద్రపురం చేరుకున్న ఈ ర్యాలీ గ్రామ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ సబ్బేళ్ల సుజాత వీరరాఘవ రెడ్డి, దేవస్థానం చైర్మన్ ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పువ్వుల మాలలతో ఘన స్వాగతం పలికారు తర్వాత కొమరిపాలెం చేరుకున్న ఈ ర్యాలీ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పుష్ప వర్షంతో ఘన స్వాగతం పలికారు



## ఒలింపియాడ్ లో సత్తా చాటిన శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్, ఏప్రిల్ 08:జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ.ఎన్.టి.ఎస్.ఓ) పరీక్షలో హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు 315 మంది ఒలంపియాడ్ పరీక్షలు రాయగా 271 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో పచ్చిమట్ల అనన్య, రెండవ స్థానంలో గూడూరి ఆశిష్ రెడ్డి, మూడవ స్థానంలో పిపాస మండల్, ఐదో స్థానంలో బొక్కల నవనీత్ రెడ్డి లు నలుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్, బహుమతులు, సర్టిఫికేట్లు సాధించారు. వీరితోపాటు 267 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్లు సాధించారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ వారు పంపించిన బహుమతులను సోమవారం ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ ఒలింపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ మంద శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జీ తిరుమల, ఒలింపియాడ్స్ ఇంచార్జులు రజనీకాంత్, చామంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మురికి కూపంగా మారిన రేపాల

**గత ఐదు నెలలుగా నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు**

**చెత్త సేకరణను పూర్తిగా మరిచిపోయిన పారిశుద్ధ్య సిబ్బంది**

**మురుగు నీటి నిల్వలు**

**కంపు కొడుతున్న డ్రైనేజీలు**

**అపరిశుభ్రతతో దుర్గంధం వెదజల్లుతున్న కాలనీలు**

**మంచినీటి ట్యాంకులు**

**కూడా శుభ్రపరచని వైనం**

**పత్తాలేని ప్రత్యేకాధికారి గాడి తప్పిన గ్రామ కార్యదర్శి**

**అధికారుల నిర్లక్ష్యంతో అనారోగ్యం పాలవుతున్న గ్రామం**



జనసముద్రం న్యూస్ మునగాలసూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామ పంచాయితీపాలన పూర్తిగా పడకేసింది.గ్రామానికి ఒక ప్రత్యేక అధికారి,గ్రామ కార్యదర్శి,పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నా గత ఐదు నెలలుగా గ్రామం మొత్తం అపరిశుభ్రత తాండవిస్తుంది.మురికి కాలువను శుభ్రం చేయక,చెత్త సేకరణ చేయక డ్రైనేజీలు మురుగు నీటి నిల్వలతో కంపు కొడుతున్నా,విధుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నా,గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వీధుల్లోకి రావడం లేదని, డ్రైనేజీలు క్లీన్ చేయపోవటం,బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో ఈగలు,దోమలు,పురుగులు స్వైర విహారం చేస్తూ దుర్వాసన వస్తున్నాపట్టించుకునే నాథుడే లేడని,ప్రత్యేక అధికారి పత్తా లేడని,కార్యదర్శి ఎప్పుడు వస్తాడో ఎవ్వరికీ తెలియకుండా పోయిందనిగ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ఐదు నెలల నుండి గ్రామంలో పేరుకుపోయిన చెత్త చెదారం,మురుగు నీరు నుండి వచ్చే దుర్వాసన,ప్రజలకు సరఫరా చేస్తున్న నీటి ట్యాంకులు శుద్ధి చేయక కలుషిత నీటితోచర్మ వ్యాధులు,ఇతర అనారోగ్యాల బారిన పడుతున్నా పట్టించుకునే స్థితిలో అధికారులు లేరనివాపోతున్నారు.గ్రామానికి నిధులు రావడం లేదా..?రేపాల గ్రామ పంచాయితీకిఅసలు నిధులు వస్తున్నాయా? లేక వచ్చే నిధులు మాయమవుతున్నయా?అనేది గ్రామ ప్రజలకు అర్థంకావడం లేదని,గ్రామాభివృద్ధి కోసం వచ్చిన నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని అధికారులపై మండిపడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాదికారులు స్పందించి గ్రామ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ,గ్రామానికి వచ్చిన నిధులు లెక్క మొత్తం తేల్చాలని, తక్షణమే గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుపోయి మింగిన నిధులను బయటకు కక్కే వరకు అధికారులను నిలదీస్తామని హెచ్చరిస్తున్నారు.

## బహుజన సాహిత్య అకాడమి జాతీయ అవార్డు

**నల్లగొండ జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన**

**డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:8 ఎస్.సి., ఎస్.టి., బి.సి. %ఙ% మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకోపోవడం కోసం కృషి చేస్తున్న జాతీయ స్థాయి సంస్థ అయిన బహుజన సాహిత్య అకాడమి (బీ ఎస్ ఏ ) సంస్థను విస్తరింపజేసే దిశలో బాగంగా నల్గొండ జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా డాక్టర్ చితపల్లి శ్రీనివాస్ గౌడ్ గారిని నియమిస్తూ బీ ఎస్ ఏ నేషనల్



ప్రెసిడెంట్ నల్లా రాధకృష్ణ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి పత్రం లను జిల్లా కలెక్టర్ నల్లగొండ, జిల్లా ఎస్పీ నల్లగొండ,సంబంధిత కల్చురల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ గారి అందించారు. సెలక్షన్ కమిటీ మెంబర్ గా ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి సామాజిక ఉద్యమకారులు, సామా జికవేత్తలు, మహ నీయుల ఆశల కోసం పనిచేసేవారిని వివిధ రంగాలలో ప్రజల కోసం సేవ చేసేటువంటి నైపుణ్యత సమాజ బాధ్యత కలిగినటువంటి వారిని గుర్తించి అవార్డులను ఎన్నిక చేస్తామని తెలిపారు.



## మాదిగల ద్రోహి కాంగ్రెస్ పార్టీని ఓడించండి

**ఎమ్మార్పీఎస్ పిలుపు**

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 8:హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం హుజురాబాద్ లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మహాజన సోషలిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నెహ్రూ , ఇందిరా గాంధీ కాలము నుండి నేటి రాహుల్ గాంధీ వరకు అధిక జనాభా కలిగిన మాదిగలు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి దేశ ప్రధానులను ముఖ్యమంత్రులను చేయడానికి ముఖ్య భూమిక పోషించారు. కానీ నేడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగనున్న లోక్ సభ ఎన్నికలలో తెలంగాణలో ఉన్న మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మరియు కంటోన్మెంటు ఎస్సీ రిజర్వుడు ఉపఎన్నిక టికెట్లను మొత్తం నాలుగు సీట్లు మాలలకే కేటాయించి 70 లక్షల జనాభా కలిగిన మాదిగలకు ఒక సీటు కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసి సామాజిక న్యాయానికి పాతర వేశారని మండిపడ్డారు, దీనివల్ల తెలంగాణలో రాజకీయంగా మాదిగలను ఎదగనీయకుండా కుట్ర జరుగుతుందని ఆరోపించారు . కావున వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగలు కాంగ్రెస్ పార్టీని తమ గ్రామాల్లోకి రాకుండా అడ్డుకొని ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మారేపల్లి శ్రీనివాస్ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు , ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల మదునయ్య, సీనియర్ నాయకులు కలవల మల్లయ్య, మొలుగూరి ప్రభాకర్, ఇల్లంతకుంట ఎంఎస్పి మండల అధ్యక్షుడు మేకల యాదగిరి, గాజుల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కర్నె శ్రీశైలం వర్ధంతి వేడుకలు

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:అమనగల్ పట్టణంలో సోమవారం ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కర్నె శ్రీశైలం. ద్వితీయ వర్ధంతిని. పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జీనికుంట్ల భాస్కర్ .ఆధ్వర్యంలో ఆమనగల్లు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రారంభం చేసినప్పటి నుండి ఎన్నో అష్ట కష్టాలు అనుభవిస్తూ భౌతిక దాడులు సైతం ఎదుర్కొని నిజమైన ఎస్సీల యొక్క రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ఎన్నో పోరాటాలు చేషాడని . క్రైస్తవులుగా కన్వర్ట్ అయి కూడా అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్న వారి పైన, అంటరానితనము అస్పృశ్యత రూపుమాపడానికి ఎంతో కష్టపడ్డాడని . ఆరోగ్యం సహకరించినప్పటికీ కూడా దళిత సంస్కృతి, సాంప్రదాయాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ఎంతో కృషి చేశారని . దళితులంటే ఆది హిందువులని, వారంతా ఆది జాంబవ మహాముని వారసులని,59 ఉపకులాలను ఒకే వేదిక పైకి తెచ్చి దళితుల లోపల ఐక్యతకు ఎంతో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ వాదం పేరు మీద సమాజం లో ఉన్న నకిలీ దళితులు, సంఘ విద్రోహ శక్తులపై కూడా పోరాడిండని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, కల్వకుర్తి ఇన్చార్జి



బోయినపల్లి కృష్ణ, తలకొండపల్లి మండల అధ్యక్షుడు చెన్నం శెట్టి పవన్. గ్రామ అధ్యక్షులు దుబ్బ మల్లేష్,ఎట్టి రాజు, దేవేందర్, బుల్లెట్ నర్సింహా,యాచారం యాదయ్య, ఇంజమూరి మహేష్,ఉప్పు రామలింగం,మురళి, సాయి ఎబివిపి. నాయకులు లండం మల్లేష్, వెంకటేష్, విజయ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్కు 1000 కోట్లు కేటాయించండి. గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్

జనసముద్రం ఏప్రిల్ 8 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఏపీ ఎన్నికలలో కలసి పోటీ చేస్తున్న ( తె!! దేశం, జ!!సేన, భా!!పా)ఈ మూడు పార్టీలు బ్రాహ్మణులకు సీట్లు కేటాయించలేదు. ఈకారణంగా ఏపీలో సుమారు 25 లక్షలకు పైగా జనాభా ఉన్న బ్రాహ్మణ సమాజం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. ఇందుకు ప్రాయశ్చిత్తంగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎన్నికలలో బ్రాహ్మణులను విస్మరించిన పొరపాటును సరిదిద్దుకోవలసిన బాధ్యత 3 పార్టీల పైన ఉన్నదని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ, రాష్ట్ర కార్యదర్శి బి.రామాచార్యులు పేర్కొన్నారు.వెంటనే 3 పార్టీల అధినేతలు వెంటనే స్పందించి ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్కు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తామని ఎన్నికల సభలలో ఒకటికి పది సార్లు ప్రకటించినట్లయితే బ్రాహ్మణ సమాజ మద్దతు 3 పార్టీలకు లభిస్తుంది తద్వారా ఎన్నికలలో విజయం లభిస్తుందని బ్రాహ్మణ సంఘం నేతలు తెలియజేశారు.సమయం లేదు మూడు పార్టీల అధినేతలారా బ్రాహ్మణ డిమాండును అంగీకరిస్తున్నామని వెంటనే ప్రకటించండి. బ్రాహ్మణుల మద్ద త్తును పొందండి.



## రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ డాక్టర్ రవీందర్ మృతి



ఎల్కతుర్తి ఏప్రిల్ 8 జనముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రవీందర్ వయసు 52 వృత్తిరీత్యా ఆర్ఎంపీ డాక్టర్ హాస్పటల్ పనులపై జమ్మికుంటకు వెళ్లి వస్తుండగా చెల్పూర్ ఇంద్రనగర్ మధ్యల రెండు ద్విచక్ర వాహనాల ఢీకొని గాయాల పాలైన రవీందర్ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యములో మరణించడం జరిగింది రవీందర్ పెంచికలపేటలో వృత్తిరీత్యా అందరినీ ఆదుకునేవాడని వైద్య వృత్తిలో ఎనలేని సేవలు చేశాడని పేదవారు ఎవరైనా వస్తే డబ్బులు లేకుండా కూడా వైద్యం చేసేవాడని గ్రామస్తులకు ఎనలేని సేవలు చేసేవాడని గ్రామస్తులు మృతుని కుటుంబీకులు శోకసముద్రంలో మునిగారు పోస్టుమార్టం నిమిత్తము హుజురాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు




## విజిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం

**విజిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం 2014 గురించి సమాచార హక్కుచట్టం కార్యకర్తలు తెలుసుకోవాలి**

**అర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర, కిషన్ నాయక్**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :8 ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరే వ్యక్తులకు బెదిరించడం, వేధించడం ఎవరైన దాడి చేసి నప్పుడు వారికీ రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్తలకు పరిరక్షణ బిల్లు (విజిలుబ్లోయర్స్ )నుతీసుకొవచ్చింది. దీన్ని రాష్ట్రపతి 2014, మే 9న ఆమోదించగా, 2014, మే, 12న అమలులోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పాలనను పారదర్శకత, జవాబుదారీ తనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించింది. రెండు ప్రభుత్వాల పనితీరుకి సంబందించిన సమాచారం దేశ ప్రజలకి అందుబాటులో వుంచడానికి ఇది కృషి చెస్తుంది. సమాచార హక్కు కార్యకర్తల గోప్యతను నిర్లక్ష్యంగా లేదా ఉద్దేష పూర్వంకంగా బయటపెట్టే అధికారులకు మూడేళ్లు జైలు శిక్ష లేదా రూ. 50,000/– జరిమానా విధిస్తారు.




## సిఐటియు ఆధ్వర్యంలో సెమినార్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలు కార్యవర్గం కర్తవ్యం అనే సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.




## ఆమనగల్ గ్రామర్ హైస్కూల్లో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్ ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్ గ్రామర్ హై స్కూల్, లో సోమవారం ప్రముఖ జే.జే హొలీస్టిక్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు, నిర్వహించారు. దంత వైద్య నిపుణురాలు డాక్టర్ స్నేహలత రెడ్డి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్నవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే దంత సంరక్షణ కోసం పాటించవలసిన పద్ధతులను ఆమె విద్యార్థులకు వివరించారు. అంతకుముందు భగవద్గీత విశిష్టతను వ్యక్తిత్వ వికాస నైపుణ్యం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జగదాంబ పిరమిడ్ వ్యవస్థాపక ధ్యాన గురువు జ్యోతి రెడ్డి, వైద్యులు భాస్కర్ పాఠశాల యాజమాన్యం బికుమాండ్ల ప్రదీప్ కుమార్, అవ్వారి శివలింగం కోట్ల వెంకటేష్, ఆమనగంటి సంజీవ్ కుమార్, శైలజ శివకుమార్, శశికిరణ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## లింగయ్యపల్లి గ్రామాన్ని సందర్శించిన పంచాయతీ అధికారి

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని లింగయ్యపల్లి గ్రామాన్ని సోమవారం రోజున జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది. గ్రామంలోని అన్ని రహదారులు డ్రైనేజీ లను పరిశీలించి గ్రామంలో డ్రైనేజీలు శుభ్రంగా ఉంచాలని, అదే విధంగా ప్రతి రోజూ డ్రై వెస్ట్ కలెక్షన్ చెయ్యాలని , సెగ్రిగేషన్ షేడ్ ని ఉపయోగించి పొడి చెత్త ను సరియైన పద్దతిలో వేరు చెయ్యాలని,తడి చెత్త ద్వారా సరియైన పద్దతిలో ఎరువు తయారు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులతో పద్దతి ప్రకారం పని చేయించాలని,ఎవరైనా పనులు చెయ్యకపోతే విధులనుండి తొలగించాలని తెలియజేసారు.గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించి రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని ఆదేశించారు.గ్రామంలోని నీటి వనరులు,లభ్యత గురించి తెలుసుకొని ప్రస్తుతం నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రత్యమ్నాయ ఏర్పాట్లను గుర్తించి పెట్టుకోవాలని,తద్వారా గ్రామంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ నీటి ఇబ్బంది జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తోపాటు ఎంపిఓ రమేష్, పంచాయతి కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు చింతపల్లి జెడ్పిటిసి

చింతపల్లి ఏప్రిల్ 08(జన సముద్రం న్యూస్) క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు జరగాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు,సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆమె అన్నారు.తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి,పంటలు బాగా పండాలని,రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.అలాగే సకల వృత్తులవారు ఆనందంగా ఉండాలని, పల్లెలలో,పట్టణాల్లో ప్రతి ఇల్లు కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం,09 ఏప్రిల్,2024

# ధర్మపురి నియోజకవర్గ మాదిగల ఆత్మీయ సమ్మేలేనం

ఏప్రిల్ 08 జనసముద్రం న్యూస్

ధర్మపురి నియోజకవర్గ మాదిగ కుల బాందవుల ఆద్వర్యంలో సోమవారం రోజున ధర్మపురి లోని స్థానిక SHగార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ గారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



ధర్మపురి నియోజకవర్గ మాదిగ కుల బాందవుల ఆద్వర్యంలో తనకి సన్మానం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని,మా దళిత సోదరులకు తన ప్రాణం పోయే వరకు అన్ని విధాలా అండగా ఉంటానని, ఈ ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పది నుండి పదిహేను సార్లు కలిసి వారికి వివరించడం జరిగిందని,తను జెడ్పీ చైర్మనగా ఉన్న సమయంలో ప్రతి ఒక్క దళిత సర్పంచ్ లను పిలిపించుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని,15 సంవత్సరాలు తన గెలుపుకు కృషి చేసిన ప్రతి దళిత సోదర సోదీమణులకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని,ఈ ప్రాంత సమస్యల పరిష్కారం విషయంలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని,నియోజక వర్గ దళిత సోదరుల అభ్యున్నతి విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని,దళితుల అభ్యున్నతి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని,తనని ఒక ఎమ్మెల్యే గా బావించవద్దని,ఒక కుటుంబ సభ్యుడిగా భావించాలని,ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తనని నేనుగా కలిసి తమ సమస్యలు చెప్పుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యా నిర్వాహక బాధ్యులు సంఘునబట్ల దినేష్,చిలుముల లక్ష్మణ్,పారపెల్లి రాజమల్లయ్య,అరికిల్ల సతీష్,మొకేనాపెల్లి సతీష్ దీకొండ మహేందర్,,ముల్కల శ్రీనివాస్, ఎదుల్ల అంజన్న,చందోలిశ్రీనివాస్,చెవులమద్దిరమేష్,చెవుల మద్దివినోద్,చిర్రలక్ష్మణ్,రాయిళ్లరవికుమార్,బొల్లార పు పోచన్న,చెన్న కుమార స్వామి మరియు పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎమ్మెల్యే గెలుపు లక్ష్యంగా పనిచేస్తా:ఎల్వి మోహన్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8:

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు మండలంలోని ప్రతి కుటుంబము ప్రయోజనం పొంది ఉందిఅనిఅర్హత ఉన్నవారు పార్టీలకతీతంగా రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రభుత్వాన్నిదని తిరిగి ఆ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు స్థానిక ఎంపీ రాష్ట్ర రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి వెళ్లదులుకొని నిలుస్తున్న ఎంపీ మిధున్ రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఐదవ సారి విజయం కోసం ప్రయత్నం చేస్తున్న కూరముట్ల శ్రీనివాసులు ఎలాగైనా సరే గెలిపించి మండల నాయకులు అందరము సమన్వయంగా పనిచేసే జగన్ కి గిఫ్ట్ గా ఇస్తామని ఆయన తెలియజేశారు ఎంపీపీ చంద్ర తిమ్మాయపాలెం సర్పంచ్ బాలు అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ అగ్రహారం సంబంధించిన వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు



వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# చేవెళ్ల పార్లమెంటు ఏడు నియోజకవర్గాల బూత్ స్థాయి అధ్యక్షుల సమీక్ష సమావేశం లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**- భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు , కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి సమక్షంలో చేవెళ్ల పార్లమెంటు ఏడు నియోజకవర్గాల బూత్ స్థాయి అధ్యక్షులతో సమీక్ష సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది**

శేరిలింగంపల్లి ఏప్రిల్ 08 జనసముద్రం న్యూస్

చేవెళ్ల లోని జే .పి. ఎల్ కన్వెన్షన్ హిమాయత్ నగర్ లో నిర్వహించిన పార్లమెంటుకు సంబంధించిన ఏడు నియోజకవర్గాల బూత్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,పార్లమెంటు ఇంచార్జ్ మల్లారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.






ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి శక్తి కేంద్ర ఇన్చార్జులు -బూత్ అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర పద అధికారులు సోషల్ మీడియా, వివిధ పార్టీ హోదాలున్న సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చాలా బలంగా ఉందని నరేంద్ర మోడీ శక్తి - ఆశయం ముందు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఫరార్ కావడం ఖాయమని ఇతర పార్టీ నేతలను తీసుకువచ్చి బరిలోదించే దౌర్భాగ్య పరిస్థితిలో ఆ పార్టీలు ఉన్నాయని తెలుపుతూ, నియోజకవర్గంలో శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు ఏర్పరచుకొని కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ గెలుపుకు కృషి చేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ,చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఓట్లను తీసుకువచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నూ గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీ కి మరియు కిషన్ రెడ్డి కి చేవెళ్ల సీటును కానుకగా ఇస్తామని కార్యకర్తల సమక్షంలో రవికుమార్ యాదవ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, డివిజన్ అధ్యక్షులు , కంటెస్టెడ్ కార్పొరేటర్లు మహిళా మోర్చా, యువ మోర్చా, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా ఉప్పరపేట గంగమ్మ తల్లి గొప్ప అలంకరణ కొత్త నాగమ్మ గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో

కొర్లకుంట/ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి కొర్లకుంట క్రాస్ రోడ్డు పక్కన ఉప్పరపేట గంగమ్మ తల్లి అలంకరణ అంగరంగ వైభవంగా ఉగాది సందర్భంగా

ప్రతి సంవత్సరం ఉగాది రోజున జరుగుతున్న ఉప్పరపేట గంగమ్మతల్లితిరుణాలసందర్భంగా గొప్పగా అలంకరించారు అలంకరణలో దగ్గరగా ఉండి పరిశీలిస్తూ కొత్త నాగమ్మ గారి వెంకట్ రెడ్డి ముక్కా వారి పల్లి వాస్తవ్యులు శేఖర్ రెడ్డి అమర్నాథ మరి కొంతమంది ముఖ్యులు పరిశీలిస్తూ గొప్పగా అలంకరించారు ఉగాది ఉప్పరపేట గంగమ్మ తిరుణాల రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఒక





ప్రత్యేకత కలదు వందలాది దుకాణాలతో వేలాది ప్రజలతో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుగుతున్న తిరుణాలను తిరుణాల ముక్కు వారి పల్లి గ్రామ పెద్దలు దగ్గరగా ఉండి అన్ని కార్యక్రమాలను సంపూర్ణంగా కొరత లేకుండా జరుగుటకు అన్ని రకాల అలంకరణ తోముస్తాబైన ఉప్పరపేట గంగమ్మ తల్లి

# డా బిఆర్ అంబేద్కర్ విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు నోబుల్





జనసముద్రం న్యూస్ మండవల్లి, ఏప్రిల్ 8.

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మెయిన్ సెంటర్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పండు అశోక్ కుమార్, దుంగ రత్న ప్రదీప్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొడ్డు నోబుల్. ఈ కార్యక్రమంలో మండవల్లి సర్పంచ్ శ్రీమతి మెండా ఝాన్సీ, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, మండవల్లి మండలంలోని గ్రామాల సర్పంచులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, మాలమహానాడు అధ్యక్షులు డా11 సేవా నాగజగన్ బాబురావు, ఏసుపోగు దానియేలు, చాబత్తిన విజయ్, పాగోలు అభీష, బేబి సరోజినీ, మెండా సురేష్ బాబు, దానం ప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ - మానుకోట శాసనసభ్యులు డాక్టర్!! భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8

నెల్లికుదురు మండల కేంద్రంలో మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళినాయక్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను



ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు.

ముస్లిం సోదరుకు వారి యొక్క సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు వారి యొక్క సమస్యలను ఎంపీ ఎలక్షన్ తరువాత పరిష్కరిస్తానని వారికి భరోసానిచ్చారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి సన్మానించారు...ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు , జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు,శ్రేణులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# తనిఖీల్లో నగదు పట్టివేత



జనసముద్రం దేవరకొండ ప్రతినిధి :8

పార్లమెంట్ ఎన్నికల వేళ దేవరకొండ నియోజకవర్గంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. కొండమల్లేపల్లిలో ఓ వ్యక్తి నుంచి రూ. 1.45లక్షలు, మరో వ్యక్తి నుంచి రూ. 70వేల నగదు, చింతపల్లి మండలం గొడకొండ్ల వద్ద ఓ వ్యక్తి నుంచి రూ. 70వేలు నగదును ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండడంతో స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు

# మృతి చెందిన కుటుంబాన్ని, గాయపడిన వారిని పరమర్శించిన నాంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 8

నాంపల్లి మండల పరిధిలోని గట్ల మల్లేపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇరిగి యల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.విషయం తెలుసుకొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామనికి చెందిన గడ్డం యల్లయ్య నెల క్రితం యాక్సిడెంట్ లో కాలు విరగడంతో తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి.జిల్లా నాయకులు పూల వెంకటయ్య, గజ్జల శివారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఎరెడ్ల



వెంకట్ రెడ్డి,చంద్రారెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జడ బిక్షమయ్య జడ వెంకటయ్య శ్రీను



రాములు పెద్దయ్య వెంకట్ రెడ్డి సైదులు జంగయ్య లింగారెడ్డి బాలు ముదిగొండ శ్రీకాంత్ గ్రామ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేర్ ఇరిగి తిరుమల్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కస్తూరిబాయ్ గురుకుల విద్యార్థుల రోడ్డు క్రాస్ సింగ్ హైవే ఎన్ హెచ్ 7 మృత్యు ఉ తో పోరాటం

జన సముద్రం న్యూస్ ప్రతినిధిఏప్రిల్ 9

నేషనల్ హైవే నుండి కొమోటిపల్లి మళ్లింపు సమయంలో అనేకమైనటువంటి యాక్సిడెంట్లు కావడం జరుగుతుంది అక్కడ కస్తూర్బా హాస్టల్, మోడల్ స్కూల్ విద్యార్థులు నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి రామయంపేట్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్నటువంటి ఊర్ల నుండి ఆటోలలో మోడల్ స్కూల్ కస్తూర్బా హాస్టల్ వచ్చే తల్లిదండ్రులు నిత్య అవసరాలకు కోమటిపల్లి గ్రామ ప్రజలు ఈ దారి ద్వారా రామాయంపేట వెళ్లడం జరుగుతుంది ఈ సమస్యను పరిష్కరించాలని కోమటిపల్లి గ్రామ ప్రజలు తరపున సురేష్



నాయక్, పరశురాములు. తమ ఆవేదనను వ్యక్తం చేశారు

# సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులలో జర్నలిస్టులను కించపరిచే విధంగా పోస్టులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 8

నాంపల్లి మండల కేంద్రంలోని ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సూదనబోయిన రమేష్ అధ్యక్షతన ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి సూదనబోయిన రమేష్ మాట్లాడుతూసిపిఐ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, పార్టీ పేరు చెప్పుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గిరి స్వామిని కార్యవర్గ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని మీడియా ముఖంగా వెల్లడించడంతో సోమవారం కొన్ని పత్రికలలో వార్తా ప్రచురించడం జరిగింది. వార్తను ప్రచురించినందుకుగాను గిరి స్వామి అతని సతీమణి మొగుదాల రమణ సోషల్



మీడియా వాట్సప్ గ్రూపులలో జర్నలిస్టులను, మీడియా సంస్థలను కించపరిచే విధంగా పోస్టులు పెట్టి అసభ్య పదజాలంతో కులాల పేరుతో దూషిస్తూ ఇతర వ్యక్తులతో ఫోన్లో జర్నలిస్టుల మనోభావాలు దెబ్బ తినే విధంగా సంభాషించడం ద్వారా సిపిఐ మండల పార్టీ కార్యవర్గం ఆదేశానుసారము వార్త ప్రచురించడం తప్పు అనే విధంగా మాట్లాడిన వ్యక్తులపై స్థానిక నాంపల్లి పోలీస్ స్టేషన్ లో జర్నలిస్టులపై అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తులైన మొగుదాల రమణ భర్త గిరి స్వామి మరియు గిరి స్వామి తండ్రి నరసింహా లపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలింక గురుపాదం మరియు జర్నలిస్టులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మన తెలంగాణ రిపోర్టర్ గాలేంక గురుపాదం, నాంపల్లి ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి సామాజిక తెలంగాణ రిపోర్టర్ ఊరుపాక వెంకటయ్య, జర్నలిస్టులు ప్రజాపక్షం రిపోర్టర్ కోట అయోధ్య, సత్య న్యూస్ రిపోర్టర్ గడ్డం వెంకటేశ్వర్లు, అక్షిత న్యూస్ రిపోర్టర్ దామెర సైదులు, జనసముద్రం రిపోర్టర్ ముదిగొండ సైదయ్య. అక్షర న్యూస్ రిపోర్టర్ కాటిక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు దేవరకొండ విద్యార్థులు

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:8

జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి పోటీలకు దేవరకొండ ఎమ్ .ఆర్. కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 5 విభాగాలలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవి సోమవారం తెలిపారు. 5 విభాగాల నుంచి మొత్తం 25 మంది విద్యార్థులు ఈనెల 3, 4 తేదీలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర ప్రభుత్వంచే హైదరాబాద్‌లో నిర్వహించిన జిజ్ఞాస ప్రాజెక్టు పోటీలలో పాల్గొని వారి పరిశోధన నివేదికను సమర్పించినట్లు తెలిపారు.




# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మరికొద్ది రోజుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించుకునే 66వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే కమిటీ సభ్యులచే ఆవిష్కరించబడింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు పన్నులు లేని విధంగా ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని దీనికి ప్రతి ఒక్కరు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని సమయపాలనతో ఎవరి పనులు వాళ్ళు చేస్తే విజయం తథ్యమని అన్నారు అలాగే మంగళవారం నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా రామాలయంలో సాయంత్రం కవి సమ్మేళనం పంచాంగ శ్రవణం ఉంటుందని దీనికి జిల్లా కేంద్రంలోని ప్రతి ఒక్కరూ హాజరై ఆ సీతారామచంద్రుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు రామాలయ సీతారామ కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ లో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ఏప్రిల్ 8)

జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ పట్టణం లోని జామా మసీద్ దగ్గర ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్స్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘట్కేసర్ పట్టణంలోని ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటరీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని పవిత్ర




రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇవ్వవలసిన తోఫాను కూడా ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ముస్లిం సోదరులంతా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు

# ఆటోని ఢీకొట్టిన టాటా బొలెరో మాక్స్ ఢీకొని ఒకరు మృతి



మహబూబాబాద్ జిల్లా గార్ల బయ్యారం మండలం
ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సత్తనాపురం గ్రామ పరిధిలో ఆగి ఉన్న ఆటోని అటుగా వెళుతున్న బొలెరో మాక్స్ ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ సత్యనారాయణపురం గ్రామానికి చెందిన బుచ్చి రాములు వయసు 58 సంవత్సరాలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు ఆటోలో వాళ్ల ఫ్యామిలీకి సంబంధించిన కుటుంబ సభ్యులు 8 మందికి తీవ్ర గాయాల పాలయ్యారు విషయం తెలిసిన పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని క్షతగాత్రులను వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు వివరాల్లోకెళితే సత్యనారాయణపురం చెందిన కుటుంబ సభ్యులు ఫంక్షన్ కి వెళుతుండగా ఆటోలో చిన్న ప్రాబ్లం ఉండి పక్కకు ఆపుకొని డ్రైవర్ చెక్ చేస్తుండగా ఇల్లందు నుండి మైబాద్ వెళుతున్న బొలెరో మాక్స్ నలుగురు వ్యక్తులు ఫుల్లుగా డ్రింక్ చేస్తూ డ్రైవింగ్ చేసే క్రమంలో ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు

# చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన దివ్యాంగులు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :

మండలంలోని రమాకాంత్ రెడ్డి స్వగృహం నందు దగ్గర చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన దివ్యాంగులు. నరసరావుపేటలో దివ్యాంగులతో సమావేశమైన నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే 6000/- ఇచ్చి ఆదుకుంటామని భరోసా ఇవ్వడంతో, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవరమాకంతరెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర దివ్యంగుల కార్యదర్శి రాఘవరెడ్డి అధ్వర్యంలో రాష్ట్రంలో దివ్యాంగుల అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని కృషి చేస్తామని చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఆనంద వ్యక్తం చేశారు. అలాగే రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు చెప్పారంటే అది



అమలు చేసే తీరుతారని దివ్యాంగులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మల్లికార్జున, మీసేవ అంజినయ్య, తలారి అంజి,అశ్వీరాదం,ఏసేపు, నరసన్న, కలగట్ల లక్షన్న,నరసన్న ,సుధాకర్, సందీప్, రామ తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు లో జరిగిన “ఇంటింటికి జూలకంటి” కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8,

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల టౌన్. పట్టణంలోని 14వ వార్డు లో ఇంటింటికి జూలకంటి” కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రచారం నిర్వహించారని పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# కొక్కిరేణిలో మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన,ధర్నా

జనసముద్రం న్యూస్ మునగాల

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు మునగాల,., ( కొక్కిరేణి ) మండలంలోని కొక్కిరేణి గ్రామంలో గత రెండు నెలలుగా మంచి నీరు లేక గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు గురవుతున్న కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు విమర్శించారు సోమవారం గ్రామ ప్రజలు కాళీ బిందెలతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది అనంతరం రాములు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా దున్నపోతు మీద వాన కురిసినట్లు గా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.గత రెండు మాసాలుగా



మంచినీరు లేక ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, వేసవి కావటంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్ల నీరు ఇంకిపోయి ప్రజల నానా ఇబ్బందులూ పడుతున్నారని, మిషన్ భగీరథ పైపులు ఉన్నప్పటికీ అట్టి నీరు రావడం లేదు బోర్లు ఎండిపోయి గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన మంచినీటి కోసం నిధులు కేటాయించి ప్రైవేటు బోర్లు అద్దె కు తీసుకొని నీటి సరఫరా చేయాలని కొక్కిరేణి గ్రామ ప్రజల దాహార్తి ని తీర్చాలని వారు డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య దేవర నరసయ్య నందిగామ చిన్న రాములు ఇంటూరు హుస్సేన్ రెడ్డి బోయిన శ్రీకాంత్ గడ్డం చిన్న అంజయ్య ఎర్రమళ్ళ సురేష్ కామల్ల ప్రవీణ్ రావులపెంట నారాయణ మామిడి గురుమూర్తి మహిళలు వట్టెపు సుజాత. మామిడి ధనలక్ష్మి ఇంటూరి కనకమ్మ కత్తి ఉమా ములకలపల్లి ఝాన్సీ నందిగామ సుశీల తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉత్తర్వు ఎమ్.ఎస్.నెంబర్ 20 అమలుపరచడంలో అలసత్వం విధుల నిర్లక్ష్యం చేస్తున్న పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య పై లోకాయుక్తకు ఫిర్యాదు

**- స.హ.చట్టం కార్యకర్త ,సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ**

జనసముద్రం :ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన చౌక ధరల దుకాణం 3610054 తోట శ్రీనివాస్, రేషన్ డీలర్ గా ఎంపిటిసిగా రెండింటిలో కొనసాగుతున్నాడని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ జీ.వో ఎమ్.ఎస్ .నెంబర్ 20 కన్స్యూమర్ ఎఫైర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ ( సి.ఎస్.1-సిసిఎస్) డిపార్ట్మెంట్ తేదీ : 06-09-2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్ల ఎంపిక అర్హత నియమ నిబంధన ప్రకారం ఎవరైనా గ్రామపంచాయతీ ఎంపీటీసీగా ఉన్న సభ్యుడు చౌక ధరల దుకాణం డీలర్ కి అనర్హుడు తేదీ 23-11-2023 రోజున ఆర్డిఓ పెద్దపల్లి కి ఫిర్యాదు





చేశారు. అప్పటి నుండి ప్రస్తుతం వరకు 4 నెలల 15 రోజులు అవుతున్న బొబ్బిలి సత్యనారాయణ రాఘవపూర్ రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ కు అనర్హుడు లైసెన్స్ తొలగించాలని , చీటింగ్ కేసు నమోదు చేయాలని ఇచ్చిన ఫిర్యాదు పై పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు. తహసిల్దార్ పెద్దపల్లి పి.రాజ్ కుమార్ పర్సనల్ హియరింగ్ , నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఆర్డిఓ పెద్దపల్లి , తహసిల్దార్ పెద్దపల్లి ఈ ఇద్దరు అధికారులు అనర్హుడైన రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ లైసెన్స్ తొలగించడంలో పూర్తిగా విధుల నిర్లక్ష్యం , అలసత్వం , పక్షపాత ధోరణి ప్రదర్శించారని నోటీసులు పర్సనల్ హియరింగ్, విచారణలు అంటూ 4 నెలల 15 రోజులు కాలయాపన చేశారని ప్రభుత్వ జీ.వో. ఎమ్.ఎస్ 20 అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆర్డిఓ పెద్దపల్లి బి. గంగయ్య పై ,తాహాసిల్దార్ పెద్దపల్లి పి.రాజ్ కుమార్ పై తగు చర్యలు తీసుకోవాలని తేదీ : 8 ఏప్రిల్ 2024 రోజున రిజిస్టర్ పోస్టు ద్వారా తెలంగాణ లోకాయుక్త సంస్థ హైదరాబాద్ కి ఫిర్యాదు దరఖాస్తు చేశారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# భువనగిరిలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 8,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రంన్యూస్ భువనగిరి పట్టణంలో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం ప్రమాదమే..అయినా తప్పని పయనం!!





**- పాలకుల లోపం....కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం... వెరసి ప్రజారోగ్యానికి ప్రమాదం ....!?**

**- పేట సన్నెగండ్ల నుండి నరమాలపాడు రోడ్ వరకు మోక్షం లేనట్లేనా...!?**

**- ప్రతిరోజు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇదే రోడ్ పై తిరుగుతారు....అయినా వారికి కనిపించవా ప్రజల పాట్లు అంటూ నిర్వేదం !! చ అధికారులు రోజుకో మాట చెప్తూ కాలం వెళ్లదీత !!**

**- డస్ట్ పౌడర్ ముక్కుల్లోకి వెళ్లి రోగాల బారిన పడుతున్న ప్రజలు !!**

**- రోడ్ ఎప్పుడు పూర్తి అవుతుంది అని అడిగితే నిర్లక్ష్యపు సమాధానంతో కాంట్రాక్టర్లు, అధికారులు !!**

**- కనీసం దుమ్ము - ధూళి లేవకుండా నీటిని కూడ చల్లని వైనం !!**

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి .

వివరాల్లోకి వెళ్తే పల్నాడు జిల్లా కారంపూడి మండల కేంద్రం లోని పేట సన్నెగండ్ల నుండి నరమాలపాడు వెళ్లే మాచర్ల-నరసరావుపేట ప్రధాన రహదారి అత్యంత ఘోరమైన గుంతలతో.తాత్కాలిక డస్ట్ పౌడర్ నింపి ఉండటంతో ప్రజలు, ప్రయాణీకులు,స్థానికులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారం లో ఉన్నా ప్రజాప్రతినిధులు,బాధ్యతఉన్నాఅధికారులు పట్టించుకోకపోవడం తో గతంలో ఎన్నడు లేని విధంగా ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడం ప్రజల వంతు అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన రోడ్డును వేయవలసిన అధికారులు ఈ రోడ్ ను కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా కంకర, డస్ట్ పౌడర్ తో నింపి మమ అనిపించారని ప్రజల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ పౌడర్ నేరుగా ప్రజలు పీల్చడం ద్వారా శ్వాస కోశ వ్యాధులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ పట్టించుకోని ప్రజాప్రతినిధులు మాత్రం ఏమి తెలియనట్లు తగుదునమ్మా అన్నట్లు ఎన్నికల ప్రచారానికి రావడం గమనార్హం. అవునులే ఏసీ వాహనాల్లో ఒళ్ళు కదలకుండా తిరిగే ఆ పెద్దవారికి మా బాధ ఎం తెలుస్తుంది అంటూ సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణ సమస్యతో తల్లడిల్లుతున్న అన్ని వర్గాల ప్రజలు ఈ రోడ్డు దుస్థితిపై తీవ్రఅసహనాన్ని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు...వచ్చే నెలలో జరగనున్న సాధారణఎన్నికలలుజరగనున్ననేపథ్యంలో ఈ రోడ్ ప్రభావం రాజకీయ పార్టీలపై పడనుందో లేదో వేచి చూద్దాం అంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# చీమలకొండూరులో పుస్తెలతాడు చోరీ



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 8,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం చీమలకొండూరులో ఆదివారం అర్ధరాత్రి చైన్స్ స్నాచింగ్ జరిగింది.గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి పల్లెర్ల రేణుక అనే మహిళ ఇంటి డాబా పైన నిద్రిస్తుండగా గుర్తుతెలియని ఓ దుండగుడు ఆమె మెడలోంచి పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.పుస్తెలతాడు మూడు తులాలు ఉంటుందని బాధితులు తెలిపారు ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యాదాద్రి రామలింగేశ్వరుడికి రుద్రాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 8,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కొండపై వేంచేసి ఉన్న పర్వతవర్ధని సమేత రామలింగేశ్వర స్వామికి సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.ప్రభాతవేళలో మొదటగా పరమశివుని కొలుస్తూ సుమారు గంటన్నర పాటు జరిగిన రుద్రాభిషేకంలో భక్తులు మమేకమయ్యారు.పరమశివుడికి ఆవు పాలు పంచామృతాలతో అభిషేకించి విభూతితో అలంకరణ చేసి అర్పించారు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
9494184136